**Namasthe Telangana**

# రెసిడెన్షియల్ స్కూల్ బోధకులకు ప్రిలిమినరీ పరీక్ష

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీకి చెందిన గురుకులాల్లో టీచర్లు, ప్రిన్సిపాల్ పోస్టుల భర్తీ కొరకు టీఎస్‌పీఎస్సీ ద్వారా ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించేందుకు అనుమతిస్తూ బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా టీచర్లు, ప్రిన్సిపాళ్లకు సంబంధించిన పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు వేర్వేరు క్యాటగిరీల్లో ప్రాథమిక స్థాయి పరీక్షను నిర్వహించనున్నట్లు అందులో పేర్కొన్నారు.